సంక్రాంతి మన సంస్కృతికి ప్రతీక

■ ముగ్గులు వేయడం పెద్ద కళ
■ స్థానిక సమస్యలను పరిష్కరిస్తా
■ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, జనవరి 13: ముగ్గులు వేయడం పెద్దకళ అని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపల్‌లోని 10, 11 వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకుడు రింగుల ప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి గెలిపించినందుకు 10, 11వ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సంక్రాంతి అంటేనే సంప్రదాయాలను గౌరవించే పండుగన్నారు. ముగ్గులు వేయడం తనకు చాలా ఇష్టమన్నారు. నాలా ఉన్నచోట మురుగునీటి కాల్వ నిర్మిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ నాయకుడు అశోక్‌గౌడ్, మాజీ వార్డు సభ్యుడు నాగరాజుగౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు భిక్షపతి, నేతలు సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రావణ్ ఉన్నారు.

క్రీడాస్ఫూర్తిని చాటాలి

క్రీడాపోటీల్లో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి సూచించారు. నర్సాపూర్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సుల్తాన్ క్రికెట్ టీమ్ ఆధ్వర్యంలో ఎన్‌పీఎల్ పేరిట క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఎమ్మెల్యే బ్యాట్ పట్టుకుని ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. క్రీడాస్ఫూర్తితో, సోదరభావంతో మెలగాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాబ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కృపాచారి, సుల్తాన్ క్రికెట్ టీమ్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామిని సందర్శించుకున్న ఎమ్మెల్యే

నర్సాపూర్ మండలం పెద్దచింతకుంట గ్రామసమీపంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాలను సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భిక్షపతిచారి, జిల్లా ప్రధానకార్యదర్శి కృపాచారి, సభ్యులు వెంకటేశంచారి, నరేందర్ చారి, అశోక్‌చారి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్ : పెద్దచింతకుంటలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల సభ్యులు

నర్సాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భగా బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

పదో తరగతి మూల్యాంకన

కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే రోహిత్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 13 : పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావును తపస్ సంఘం నాయకులు శనివారం కలిసి విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాలు ఏర్పాటు తరువాత కొన్ని జిల్లా కేంద్రాల్లో మూల్యాంకన కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం తపస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను కలిసి వారిలో తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్, నాయకులు నరేందర్, దేవానంద్, అనిల్, కృష్ణమూర్తి రమేశ్, రాజు, ప్రసాద్‌రెడ్డి, భిక్షపతి తదితరులు ఉన్నారు.

సేవా భావం అలవర్చుకోవాలి


పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అదనపు ఎస్పీ మహేందర్‌రెడ్డి

పాపన్నపేట, జనవరి 13: ప్రతిఒక్కరికీ సేవాదృక్పథం ఉండడం అవసరమని అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. పాపన్నపేట మండలం మిన్‌పూర్ గ్రామంలో లిటిల్ ప్లాక్ చర్చి ఆధ్వర్యంలో శనివారం వృద్ధులకు ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు, వృద్ధులు, పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సమాజానికి మనం చేసే సాయం తృప్తినిస్తుందన్నారు. కార్యక్రమంలో లిటిల్ ప్లాక్ చర్చి పాస్టర్లు దాస్, బి.దినకర్, వరప్రసాద్, సర్పంచ్ ఎం.లింగారెడ్డి, ఎంపీటీసీ వడ్ల కుబేరుడు పాల్గొన్నారు.

ఆస్తి కోసం కొడుకు గొడవ.. తల్లి ఆత్మహత్య

■ జయరాంతండాలో విషాదం ■ ఇంటికి నిప్పుపెట్టిన మృతురాలి బంధువులు

నర్సాపూర్, జనవరి 13: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జయరాంతండాలో శనివారం జరిగింది. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జయరాంతండాకు చెందిన సక్రి(40)కి ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు. భర్త మరణించడంతో కుమారుడు మోహన్, కోడలుతో కలిసి సక్రి నివసిస్తున్నది. మోహన్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో తరచూ ఆస్తి తనకివ్వాలని, అమ్ముకుంటానని మోహన్ తల్లితో గొడవపడేవాడు. దీంతో సక్రి మనస్తాపం చెంది శనివారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషయం తెలుసుకున్న మృతురాలి బంధువులు సక్రి మృతికి కొడుకు, కోడలు కారణమంటూ మోహన్ ఇంటిని తగలబెట్టారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించి, కేసు నమోదు చేసుకున్నారు. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రామాయంపేట బైపాస్ వద్ద లారీ బోల్తా పడడంతో కోళ్లను తీసుకెళ్తున్న స్థానికులు

రామాయంపేటలో కోళ్ల లారీ బోల్తా

■ అందినకాడికి కోళ్లను ఎత్తుకెళ్లిన స్థానికులు

రామాయంపేట, జనవరి 13: పౌల్ట్రీ కోళ్ల లారీ అదుపు తప్పి బోల్తాపడ్డ ఘటన రామాయంపేట జాతీయ రహదారి బైపాస్ వద్ద శనివారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ పౌల్ట్రీ వ్యాపారి రామాయంపేట పట్టణ శివారులోని కోళ్ల ఫారాల నుంచి కోళ్లను లారీలో తీసుకెళ్తున్నాడు. మార్గమధ్యలోని రామాయంపేట బైపాస్ వద్ద మరలుతుండగా లారీ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో అందులో కొన్ని కోళ్లు చనిపోయాయి. దీంతో విషయం తెలుసుకున్న స్థానికులు బైపాస్ వద్దకు చేరుకుని ప్రాణంతో ఉన్న కోళ్లను ద్విచక్ర వాహనాలపై వచ్చి గోనె సంచులు, చేతులతో అందినకాడికి ఎత్తుకు పోయారు. ఈ ఘటనతో సదరు వ్యాపారి భారీగా నష్టపోయాడు.

కోళ్లను సంచుల్లో తీసుకెళ్తున్న స్థానికులు

వెంటనే కావలెను
మెదక్ పట్టణంలోని మా షాప్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన సేల్స్‌మెన్ మరియు అకౌంటెంట్ (స్త్రీ /పు) వెంటనే కావలెను
NIYAZ JEWELLERS MAIN SHOP
Medak. సెల్ : 9030897174

కేంద్రప్రభుత్వ పథకాలపై

అవగాహన సదస్సు

రామాయంపేట రూరల్, జనవరి13: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచించారు. రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో శనివారం కేంద్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు. పీఎం కిసాన్ యోజన, కులవృత్తుల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, కేంద్రం అందిస్తున్న ఎరువులు, ఇతర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దోమ చంద్రకళ, ఏఈవో రాజు, ఇమానియెల్ పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీలు

రామాయంపేట, జనవరి 13: రామాయంపేట పట్టణంతోపాటు మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వెలిసిన పతంగుల దుకాణాలను అటవీ శాఖ అధికారులు తనిఖీ చేశారు. పతంగుల దుకాణాల్లోని మాంజాలను పరిశీలించారు. చైనా మాంజా, సింథటిక్ మాంజా విక్రయించొద్దని తెలిపారు. అలాంటివి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చలాన్లు చెల్లించాలి

వెల్దుర్తి, జనవరి 13 : పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు ప్రభుత్వం రాయితీ కల్పించిందని, వాహనదారులు పెండింగ్ చలాన్లను చెల్లించాలని ఎస్సై మధుసూదన్‌గౌడ్ తెలిపారు. శనివారం సిబ్బందితో కలిసి పెండింగ్ చలాన్ల తనిఖీలు నిర్వహించారు. ఈనెల 31 వరకు రాయితీ కల్పించిందని, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వెల్దుర్తిలో వైద్యశిబిరం

వెల్దుర్తి, జనవరి 13 : గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు అన్నారు. వెల్దుర్తిలో శనివారం ఆక్సివిజన్ కంటి దవాఖాన (మేడ్చల్) ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులు, అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు సౌజన్య, సురేశ్, ఖాజా, సిబ్బంది ఉన్నారు.

యువకుడి మృతి

పాపన్నపేట, జనవరి 13 : మండలంలోని మల్లంపేట గ్రామానికి చెందిన యువకుడు శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. మల్లంపేటకు చెందిన గాండ్ల ఖదీర్(27) ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. కొన్ని రోజుల క్రితం సోదరుడు యాదుల్ మృతి చెందాడు. సోదరుడి 40వ రోజు జరపడానికి డబ్బులేక ఇబ్బందులు పడేవాడు. దీంతో గుండె పోటుకు గురయ్యాడు. ఖదీర్ భార్య ప్రస్తుతం 9 నెలల గర్భిణి. కుటుంబం పెద్ద దిక్కు కోల్పోవడంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబీకులు కోరుతున్నారు. సోషల్ మీడియా ద్వారా ఖదీర్ మరణ వార్త తెలుసుకున్న మిత్రులు, గ్రామస్తులు, నాయకులు మానవత్వంతో స్పందించారు. తమకు తోచిన రీతిలో సుమారు రూ. 2.5లక్షల విరాళాలు అందించారు.

వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట, జనవరి 13 : మండలంలోని రాజ్యతండాకు చెందిన దేవసూత్ రాములు(55) ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్సై గాలయ్య తెలిపారు. మృతుడు రాములుకు ఇద్దరు భార్యలు. ముగ్గురు మధ్యన తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఈ నెల 12న మొదటి భార్య సక్రుబాయితో గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన రాములు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పడ్డాడు. సక్రుబాయి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం

గోదాదేవీ కల్యాణోత్సవానికి హాజరైన మహిళలు

గోదాదేవీ ఎదుర్కోల కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్‌రావు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 13: జిల్లా కేంద్రంలోని బాలాజీ మఠంలో గోదాదేవి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. మంగళహారతులు, మేళతాళాలతో ఉత్సవమూర్తుల ఎదుర్కోలులో మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు పాల్గొన్నారు. ప్రత్యేక మండపంలో గోదాదేవి, రంగనాయకస్వామి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చందన, లక్ష్మీనారాయణగౌడ్, మాజీ కౌన్సిలర్లు మంగ రమేశ్‌గౌడ్, విజయలక్ష్మి, నాయకులు జీవన్‌రావు, బోస్, నరేందర్, సుమన్, సాయిమోహన్ పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

కలెక్టర్ రాజర్షి షా

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజర్షి షా శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి అందరికీ ఆనందం పంచాలని ఆకాంక్షించారు. ఏడాది పొడుగునా ఇంటింటా సిరులకాంతులు విలసిల్లాలని అభిలాషించారు.

పతంగులను జాగ్రత్తగా ఎగురవేయాలి

■ తల్లిదండ్రులు గమనించాలి
■ ఎస్పీ బాలస్వామి

మెదక్ అర్బన్, జనవరి13: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పతంగులు ఎగురవేసే వారు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి సూచించారు. పిల్లలు, పెద్దలు పతంగులు ఎగురవేస్తూ సంతోషంగా తమ సమయాన్ని గడుపుతుంటారన్నారు. పతంగులు విద్యుత్ తీగలకు తగులుకుంటే, వాటిని తీసేందుకు ప్రయత్నించవద్దని, ప్రమాదాల బారిన పడుతారన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు లేని చోట పతంగులు ఎగురవేయాలన్నారు. కనీస జాగ్రత్తలు తీసుకోవాలని, పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతూ, ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు

చిన్నశంకరంపేట, జనవరి13: చైనామాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గబ్బర్‌సింగ్ హెచ్చరించారు. చిన్నశంకరంపేటలోని వివిధ దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. చైనా మాంజా ప్రమాదకరమని, విక్రయించొద్దని దుకాణదారులకు సూచించారు.

దుకాణాన్ని తనిఖీ చేస్తున్న బీట్ ఆఫీసర్ గబ్బర్‌సింగ్

ఊరూరా క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లు

■ మెదక్ హౌసింగ్ బోర్డులో క్రికెట్ పోటీలు

కొల్చారం : సంగాయిపేటలో క్రీడాకారులతో వైస్ ఎంపీపీ మల్లారెడ్డి

మెదక్/ రామాయంపేట/ కొల్చారం, జనవరి 13 (నమస్తే తెలంగాణ): మెదక్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు యూత్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు ప్రీమియర్ లీగ్ సీజన్-3ని మాజీ కౌన్సిలర్ అనిల్‌కుమార్ శనివారం ప్రారంభించారు. 15 వరకు లీగ్ మ్యాచ్ జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

వెంకటాపూర్(ఆర్)లో క్రికెట్ టోర్నీ

రామాయంపేట మండలం ఆర్.వెంకటాపూర్‌లో ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నీని సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో 14క్రికెట్ టీంలు పాల్గొంటాయని తెలిపారు. విజేత టీంకు బహుమతిగా రూ.15 వేలు, రన్నర్ టీంకు రూ.5వేల నగదు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు శ్రీధర్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కొల్చారం మండలంలోని సంగాయిపేటలో ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీలను వైఎస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి ప్రారంభించారు. క్రీడలతో మానసికోల్లాసంతోపాటు ఆరోగ్యం బాగుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో దర్జీ రాజు, బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జి.యోహన్, క్రికెట్ జట్ల కెప్టెన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలో టాస్ వేస్తున్న మాజీ కౌన్సిలర్ అనిల్‌కుమార్

ఆర్.వెంకటాపూర్‌లో క్రీడాకారులతో బీఆర్ఎస్ నేత రాజిరెడ్డి

అయోధ్యరాముడి అక్షింతల శోభాయాత్ర

రామాయంపేట రూరల్/ నిజాంపేట/ కొల్చారం/ వెల్దుర్తి/ మెదక్ రూరల్, జనవరి 13 : రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్, దంతెపల్లి, దామరచెర్వు తండాల్లో శనివారం అయోధ్యరామమందిరం అక్షింతలు ఇంటింటా పంచారు. ఈ నెల 22వ తేదీన అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగనుందని, ఆరోజు సాయంత్రం ప్రతి ఇంటి ఎదుట దీపాలు వెలిగించి అక్షింతలు తలపై చల్లుకోవాలని రామభక్తులు కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నిజాంపేట మండలపరిధిలోని రాంపూర్ లో శ్రీరామ కమిటీ సభ్యులు అయోధ్య రాములోరి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రజితాలక్ష్మణ్, ఉపసర్పంచ్ నర్సింహులు, వార్డు సభ్యుడు బాల్‌రాజు, గ్రామస్తులు అంజాగౌడ్, నారాగౌడ్, ప్రవీణ్, కరుణాకర్, సతీశ్, రంజిత్‌గౌడ్, నాగరాజు ఉన్నారు.

వెల్దుర్తి మండలంలోని చర్లపల్లి గ్రామంలో సర్పంచ్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన బాలరాముడి అక్షింతలను గ్రామస్తులతో కలిసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి, ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొల్చారం మండలంలోని పోతంశెట్‌పల్లి, అంసాన్‌పల్లిలో అయోధ్యరామయ్య పూజిత అక్షింతలకు శోభాయాత్ర నిర్వహించి, ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మన్నె శ్రీనివాస్, నాగరాణినర్సింహులు, ఎంపీటీసీ భాగ్యలక్ష్మీసిద్ధిరాములు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్‌లు చిట్యాల యాదయ్య, కొమ్ముల యాదాగౌడ్, గౌరీశంకర్, సురేశ్‌గౌడ్, దయాకర్‌గౌడ్, సాయిని రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాక్తభూపతిపూర్ గ్రామంలోని హన్‌మాన్ ఆలయంలో..

వెల్దుర్తి : చర్లపల్లిలో రాములవారి అక్షింతల ఊరేగింపు

కొల్చారం : పోతంశెట్‌పల్లి గ్రామంలో...

నిజాంపేట : రాంపూర్ గ్రామంలో రాములోరి అక్షింతలను తీసుకెళ్తున్న గ్రామస్తులు

నేటి నుంచి నీలాద్రిగుట్ట జాతర

రామాయంపేట, జనవరి 13 : రామాయంపేట, నిజాంపేట రెండు మండలాల సరిహద్దులోని నీలాద్రి గుట్ట జాతరకు అన్ని ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి సందర్భంగా 14, 15వ తేదీల్లో జాతర నిర్వహిస్తారు. గుట్టపైనున్న రామాలయం, హనుమాన్ విగ్రహాలను ముస్తాబుచేశారు. నీలాద్రి స్వామి గుట్టకు బచ్చరాజుపల్లె, రాయిలాపూర్ గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలివస్తారు. ఆదివారం రాములోరి గుడికి, సోమవారం ఎడ్ల బండ్లతో భక్తులు చేరుకుని నీలాద్రిస్వామి గుట్ట చుట్టూరా ప్రదక్షిణలు చేస్తారు. భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకుంటారు.

చెక్ పవర్ రద్దుపై స్టే

పాపన్నపేట, జనవరి13: చెక్ పవర్ రద్దుపై హైకోర్టు స్టే విధించినట్లు కొత్తపల్లి సర్పంచ్ జగన్నాథం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తన చెక్‌పవర్ రద్దు చేస్తూ ఇటీవల కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టును ఆశ్రయించగా స్టే లభించిందన్నారు. డీపీవో సాయిబాబాను వివరణ కోరగా తమకు ఇంకా ఉత్తర్వులు అందలేదని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: (1). M/s. కృష్ణ ప్లైవుడ్ (యజమాని: శ్రీ భాగేశ్వర్ నాయక్), సర్వే నం. 67AA, కుచారం ఇండస్ట్రియల్ ఏరియా, జీడిపల్లి గ్రామం, తూప్రాన్ మండలం, హైదరాబాద్, తెలంగాణ-502336. **యజమాని : (2) శ్రీ భాగేశ్వర్ నాయక్, తండ్రి కేశ్రన్ చందర్ నాయక్,** 2-48/D, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మెదక్-501401, తెలంగాణ. **హామీదారు: 3) శ్రీ నాగ వెంకట సుబ్బారాయుడు ఈరంకి, తండ్రి నరసింహమూర్తి ఈరంకి,** ప్లాట్ నం. 77, ప్లాట్ నం. 102, శ్రీ సాయి నిలయం, జయానగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, తెలంగాణ.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31-12-2023 నాటికి **రూ. 19,86,693.82** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులతోసహా.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

శ్రీ భాగేశ్వర్ నాయక్కు చెందిన రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా: తూప్రాన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా: మెదక్, ZP మెదక్, M.P. తూప్రాన్, GP జీడిపల్లి పరిధిలో మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, జీడిపల్లి గ్రామం వద్దగల మెట్ట భూమి, ఎ.1.20 గుంటలు (ఎ.3.27 గుంటల మొత్తంలో) విస్తీర్ణం, సర్వే నం. 67/A కలిగిన పారిశ్రామిక భూమి యావత్తూ (SRO తూప్రాన్ పరిధిలో సేల్ డీడ్ నం. 1519/2012, తేది: 19-10-2012 ప్రకారం) మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఉషా రాణి భూమి, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు: క్లాసిక్ ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, పడమర: విక్రయదారుల భూమి

గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.734973, 78.469710

తేది: 09.01.2024 తదుపరి వివరాలకు సంప్రదించండి: **8331904430**

రిజర్వు ధర రూ. 2,19,00,000/- బయానా రూ. 21,90,000/- బిడ్ పెంపుదల రూ. 2,19,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 14-02-2024, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్: **www.mstcecommerce.com**

బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 03-02-2024న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp".** ఆస్తికిగల బిడ్డరు **అధీకృత అధికారులు** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్-500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. **మొబైల్ నెం: 9391315006.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవ